నవతెలంగాణ
వరంగల్
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com
1

రోబోటిక్ జాయింట్ రీ ప్లేస్‌మెంట్‌తో మెరుగైన ఫలితాలు : డాక్టర్ సునీల్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ అనే అత్యాధునిక పద్ధతుల ద్వారా మోకాళ్ల అరుగుదల వల్ల వచ్చే నొప్పులను పూర్తిగా తొలగిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నామని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ హాస్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. గురువారం హనుమకొండ అశోక్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సునీల్ మాట్లాడుతూ తను గాంధీమెడికల్ కళాశాలలో చదువునభ్యసించిన తర్వాత 10 ఏళ్లలండన్‌లో అత్యాధునిక పద్ధతుల ద్వారా శిక్షణ పొంది 2014లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత లండన్ లో అభ్యసించిన అత్యాధునిక పద్ధతులను ఇప్పుడు అమలు చేస్తూ 400 రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు చేసినట్లు వివరించారు. చాలామంది శస్త్ర చికిత్సకు భయపడి ఇంజెక్షన్లు మాత్రమే వేసుకుంటారని ఇంజక్షన్లతో పూర్తిగా నయంకాదన్నారు. మొదటి రెండు స్టేజీలో ఇంజక్షన్ పనిచేస్తుంది మూడో స్టేజీలో పెయిన్ కిల్లర్ లేకుండా మందులతో నడిపిస్తారని నాలుగో స్టేజీలో మాత్రం తప్పకుండా ఆపరేషన్ చేయాల్సిందే అని తెలిపారు. తక్కువ ఖర్చులో అత్యధిక సర్జరీలను సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకున్న పేషెంట్లు మనమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అవాంతరాలు ఉండవద్దు

- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీవాకడే అన్నారు. గురువారం ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమా వేశంలో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఆయా డివిజన్‌లలో నీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడానికి 66 డివిజన్‌లో ప్రతి డివిజన్‌కు సూక్ష్మ ప్రణాళిక (మైక్రోప్లాన్) తయారు చేయాలని స్థానికంగా ఉన్న పరిస్థితులపై అవగాహన ఏర్పరచుకొని తగు పరిష్కార మార్గాలతో సిద్ధంగా ఉండాలన్నారు. తక్కువ నీరు వచ్చే ప్రాంతా లను (టెయిల్‌ఎండ్)గుర్తించాలని, వేసవి దృష్ట్యా ఆయా డివిజన్‌లలో ఎన్ని చేతిపంపులు ఉన్నాయి ? అందులో పనిచేసేవి ఎన్ని ? మరమ్మతు దశలో ఎన్ని ఉన్నాయో వాటికి సంబంధించిన ప్రోగ్రెస్ ఉండాలని 2-3 రోజుల్లో మరమత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. చివరి పాయింట్ వరకు ఉన్న గృహాలకు నీరు అందించాలని ఇందుకోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పష్టత ఉండాలని, నీటి ఎద్దడి ఏర్పడే అవకా శం ఉన్న ప్రాంతాల్లో వాల్వుల పనితీరు పరిశీలించాలని ఈ సందర్భం గా కమీషనర్ తెలిపారు. ఈ సమీక్షాసమావేశంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు శ్రీనివాస్, రాజయ్య, డిఈలు రవికుమార్, సంతోష్‌బాబు, సారంగం, కష్ణమూర్తి, రంగారావు, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చూపిద్దాం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు
- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



నవతెలంగాణ-పర్వతగిరి

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపిద్దామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పేర్కొన్నారు. హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం పర్వతగిరి మండల పరిధిలోని గోపనపల్లి, కొంకపాకలకు చెందిన 100 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్లమెంట్ ఎన్నికలు జరిగే లోపు పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, నాయకులు రతన్‌రావు, మిట్టపెల్లి నాగార్జున, దూడల మల్లిఖార్జున స్వామి ఆలయ చైర్మన్ బెల్లంరాధిక, మాజీ సర్పంచ్ నాంపల్లి అశోక్, నాంపల్లి కుమారస్వామి, మంద దేవేందర్, మాజీ ఎంపిటిసి జన్ను సారమ్మ- యాకయ్య, మాజీ చైర్మన్ బోయిని బొంధ్యాలు, గొల్లపల్లి శ్రీధర్, నాంపల్లి అనిల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



నవతెలంగాణ-నెక్కొండ

మున్నూరు కాపుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియను ప్రకటించడం హర్షణీయమని మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మాదాసు రవి అన్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మున్నూరు కాపు ల ఆర్థిక అభివద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ కార్పొరేషన్లో ప్రభుత్వం నిధులను కేటాయించి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షులు బండి శివకుమార్, ప్రధాన కార్యదర్శిలు పడాల రవికుమార్, పడాల సురేందర్, యాసం హరికృష్ణ, ఎడ్ల సురేందర్, సహాయ కార్యదర్శి మద్దికుంట్ల నాగేష్, పట్టణ అధ్యక్షులు బైరు కుమారస్వామి, సలహాదారులు అశోక్ కుమార్, గైలక్ష్మణ్, ఎడ్ల కిష్టయ్య, జల్లి బుచ్చయ్య, ఈదుల యాకయ్య, సత్యనారాయణ, బైరూ రాజాలు, మేండే రవి, కుమారస్వామి, ఎడ్ల సందీప్ పాల్గొన్నారు.

నందానాయక్‌తండాలో వేలంపాట రూ.16.68 లక్షలు

నవతెలంగాణ-గీసుగొండ



కొమ్మాల అంగడి వేలంపాట నందానాయక్ తండాలో రూ.16.68 లక్షలకు పాటపడినట్లు ఎంపీఓ ఆడెపు ప్రభాకర్ తెలిపారు. కొమ్మాల అంగడి 5 గ్రామాలకుగాను సంవత్సరానికి 52 వారాల నిర్వహించుకునే కట్టుబాటు ఉంది. అందులో భాగంగా 7వారాలకు నందానాయక్‌తండాలో వేలం స్థానిక పంచాయతీ కార్యదర్శి లావణ్య అధ్యక్షతన నిర్వహించగా ఎంపీఓ హాజరయ్యారు.

ఈ వేలంలో మొత్తం 11 టెండర్లు రాగా అత్యధికంగా ఓపెన్ టెండర్‌లో రూ.15,12,000లు రాగా సీల్డ్ టెండర్‌లో రూ.16 లక్షల 68వేలు కోట్ చేసిన బానోతు కష్ణ టెండర్ ను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దస్రుతండా కార్యదర్శి సహజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్ణం షాపింగ్‌మాల్ యాజమాని మాయలీలలు





నవతెలంగాణ-వరంగల్

వరంగల్ చౌరస్తాలో వర్ణం షాపింగ్ మాల్ యజమాని మాయ లీలలు అంతాఇంత కాదని పలువురు చర్చించుకుంటున్నారు. ఆకారపు అనే ట్రస్ట్‌పై ఉన్న భూమిని ఎవరు కొనడంగాని అమ్మడం కానీ జరగకూడదు. కానీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఆకారపు ట్రస్ట్ ఆధ్వర్యంలోని భూమిని వర్ణం షాపింగ్ మాల్ యజమాని కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా భవనాలు నిర్మించినప్పటికీ సంబంధించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు కనీసం కొన్ని నెలల వరకు కూడా కన్నెత్తి చూడని దుస్థితి నెలకొని ఉంది.

తెరవెనుక నుండి నడిపిస్తున్నదెవరో ..

దీని వెనకాల అప్పటి ప్రజాప్రతి నిధుల అండదండలతోనే వర్ణం షాపింగ్‌మాల్ యాజమాని రోడ్డుని సైతం అక్రమంగా కబ్జాచేసి ఏకంగా భవనాలు నిర్మించి షా పింగ్ మాల్‌ను నిర్వహిస్తున్న క్రమంలో ట్రాఫిక్ అంతరాయం కలిగినప్పటికీ సంబంధిత అధికారులు ఆ షాపింగ్ మాల్‌పై ఎలాంటి చర్యలు అప్పట్లో తీసుకోక పోవడమే కాకుండా చూసిచూడనట్లు వ్యవరించారనే విమర్శలు ప్రజల నుండి వ్యక్తమయ్యాయి. తదనంతరం కొన్ని నెలల తర్వాత షాపింగ్ మాల్‌కు అనుమతి పత్రాలు లేవని టౌన్ ప్లానింగ్ అధికారులు భవనాన్ని కొంత కూల్చివేశారు. అనంతరం వర్ణం షాపింగ్ మాల్ యాజమాని ప్రస్తుత ప్రజా ప్రతినిధులను కలిసినట్టు సమాచారం. ఇప్పటి ప్రజా ప్రతినిధులు కూడా ఏం భరోసా ఇచ్చారో తెలియదు కానీ ఏకంగా రేనోవేషన్ వర్క్స్ జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనప్పటికీ వర్ణం షాపింగ్ మాల్‌లో రెనియేషన్ విషయమై ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏవిధంగా స్పందిస్తారో చూడాల్సిందే.

కమిషనర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్నారు :

వెంకన్న, బల్దియా సిటీ ప్లానర్

వర్ణం షాపింగ్‌మాల్ విషయాన్ని కమీషనర్ దష్టికి తీసుకువెళ్లాము. ఫైల్ కూడా కమిషనర్ దగ్గర ఉన్నది. కమిషనర్ కొత్తగా రావడంతో ఫైల్‌ను పరిశీలిస్తున్నారు. కమిషనర్ బిల్డింగ్ పర్మిషన్ రద్దు చేయవచ్చు లేదంటే భవనాన్ని పూర్తిగా తొలగించవచ్చు. కమిషనర్ ఆదేశాల ప్రకారం తప్పకుండా చర్యలు ఉంటాయి.

నూతన జాతీయ విద్యావిధానం -2020 రద్దు చేయాలి

- శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడదాం
- సనాతన ధర్మానికి ఆధారంగా నే నూతన విద్యావిధానం
- అశాస్త్రీయ, బ్రాహ్మణీయ, ఫాసిజాన్ని తరిమికొడుదాం
- ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ ఎంఎఫ్.గోపినాథ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచదేశాలు శాస్త్రసాంకేతికతవైపు అడు గులు వేస్తూ ముందుకు వెళుతుంటే నేటి మన దేశ పాలకులు అంధవిశ్వాసాల వైపు విద్యార్థులను తీసు కువెళ్లడమే కాకుండా విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యకాషాయీకరణ, కార్పొరేటీకరణ దిశగా ప్రోత్సహించే విధంగా వారి విధానాలు ఉన్నాయని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎఫ్. గోపీనాథ్ అన్నారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ వక్షం శాస్త్రవిభాగం సమావేశ మందిరంలో నూతన జాతీయ విద్యా విధానం - 2020 రద్దు చేయాలని కేయూ విద్యార్థి నాయకులు కామగోని శ్రావణ్, మున్నా గణేష్, ఉప్పుల శివల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యవక్తగా విచ్చేసిన డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా కాషాయకరణ, కార్పొరేటీకరణ చేసే విధంగా తన అడుగులు వేస్తుందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని అమలు పరచడంలో భాగంగా నూతన జాతీయవిద్యావిధానం-2020ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. అందులో భాగంగానే పాఠ్య పుస్తకాలలో భగత్ సింగ్, అంబేద్కర్ వంటి మేధావుల చరిత్రతో పాటు జీవ పరిమాణ సిద్ధాంతం అయిన డార్విన్ సిద్ధాంతాన్ని, మాండలిఫ్ ఆవర్తన పట్టికను తొలగించే కుట్ర చేస్తుందన్నారు. నూతన విద్యా విధానం అనే పేరుతో అశాస్త్రీయమైన అంధవిశ్వాసాలతో కూడుకున్న విద్యా వ్యవస్థను కరోనా సమయంలో దేశమంతా బిక్కుబిక్కు మంటూ ఉంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎలాంటి చర్చ లేకుండా ఆగమేఘాలపై ఎన్ఈపి-2020 తీసుకువచ్చిందని సాంస్కృతి, సాంప్రదాయాలమాటున ఈ దేశంలోని సంపద కొద్దిమంది చేతిలోనే ఇంకా కేంద్రీకరింపబడడానికి సామాజిక సమానతలను పెంచిపోషించడానికి బీజేపీ ప్రభుత్వం చట్టబద్ధం చేసే చుట్టం లాంటిదే ఈ నూతన విద్యావిధానమని దుయ్యబట్టారు.

స్వాతంత్ర్యం రాక ముందుకు గతంలో ఈ దేశ ప్రజలను పరిపాలించిన సనాతన ధర్మం ఎంతమంది ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిందో చూపాలని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఏ దేశమైనా అభివద్ధి చెందాలంటే శాస్త్రసాంకేతిక రంగాలలో, విద్యా రంగాల్లో, ఉపాధి రంగాలలో అభివద్ధి సాధించినప్పుడే అభివృద్ధి చెందుతుందని కానీ అంధవిశ్వాసాలను నమ్ముకొని అభివద్ధి చెందిన దేశం ప్రపంచ పటంలో ఏఒక్క దేశం కూడా లేదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పింగిళి మహిళా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ ఎన్నో సిరి సంపదలకు నిలయమైన ఈదేశం భారత ప్రజలది అని, ఇది అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రతి ఒక్కరు రాజ్యాంగంలోని తమ హక్కులను సాధించుకున్నప్పుడే ఈ దేశం ఆర్థిక అసమానతలు లేని దేశంగా ప్రపంచ పటంలో నిలుస్తుందని తెలియజేశారు. అందరికీ హక్కులను భారత రాజ్యాంగం ప్రసాదించిందని కానీ ఓర్వలేని కొందరు రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రగల్బాలు పలకడం దేనికి నిదర్శనం ? అని ప్రశ్నించారు.

విద్యార్థులు, ప్రొఫెసర్లు, బుద్ధిజీవులు మేధావులు ఈ దేశ అభివృద్ధి ఆకాంక్షించే ప్రతి పౌరుడు అశాస్త్రీయతకు అంద విశ్వాసాలకు అభూత కల్పనలకు, కార్పొరేటీకరణకు, కాషాయీకరణకు, కర్మ సిద్ధాంతానికి వేదిక కాబోతున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్స్ గోపాల్ రెడ్డి, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు యూనివర్సిటీ విద్యార్థులు, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, కాకతీయ డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం : చైర్మన్ జంగా రాఘవరెడ్డి

- ఎన్నికల్లో లబ్ధికోసమే ఎర్రబెల్లి, కేటీఆర్, హరీశ్ డ్రామాలు
- తెలంగాణ లో మతతత్వ రాజకీయాలకు చోటు లేదు.
- రైతాంగం అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా ?



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అకాలవర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంటనష్టంపై అంచనా వేయాలని అధికారులను ఆదేశించారని జంగా రాఘవ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కాజీపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు పదేళ్లపాటు అస్తవ్యస్థ విధానాలతో రైతాంగం నడ్డివిరిచారాని జంగా మండిప డ్డారు. గతంలో పదేళ్లుగా ఏనాడు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా నేడు కేటీఆర్, హరీష్‌రావు, దయాకర్ రావు రాష్ట్రంలో తిరుగుతూ రైతు ల పై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. 14 వందల మంది బిడ్డలు త్యాగం చేస్తే వచ్చిన తెలంగాణ లో పదేళ్ల కన్ను మిన్ను కానకుండా ప్రజల ను దోచుకొని ఆస్తులను సంపాదించుకొని కులికిన బీఆర్ఎస్ నేతలు పార్లమెంట్ ఎన్నికల కోసం డ్రామాలు ఆడుతున్నారన్నారు. గతంలో తాను డీసీసీబీ చైర్మన్‌గా ఉన్నప్పుడు జిల్లాలో రైతాంగంకు ఇన్‌పుట్ సబ్సిడీ, డ్రిఫ్, ఇరిగేషన్‌కు, పంట, ఇతర రుణాల సహాయం అందించి ఆదుకున్న విషయం జిల్లా ప్రజలకు తెలుసన్నారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పినా రైతులకు అన్యాయం జరుగుతుందని కపటప్రేమ చూపుతున్నారని విమర్శించారు. రైతు అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వాల చిత్తశుద్ధిపై చర్చకు సిద్ధమా ? పాలకుర్తి నడిగడ్డకు వస్తావా పర్వతగిరికి రమ్మంటావా ? హన్మకొండ కాళోజీ సెంటర్‌లో బహిరంగ చర్చకు వస్తావా ? అని జంగా సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ లో దయాకర్‌రావు జైలుకెళ్లడం తప్పదని ఫోన్‌లను చట్టవ్యతిరేకమైన పద్ధతులలో ట్యాపింగ్ చేసి గత ఎన్నికల్లో లబ్ధి పొందాడని జంగా ఆరోపించారు. బీజేపీ మతంపేరు చెప్పి ఓట్ల ను పొందాలని చూస్తుంది కానీ తెలంగాణా సమాజంలో కమ్యూనిస్టు భావజాలం ఎక్కువ అని బీజేపీ ఇక్కడ నూకలు చెల్లవన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకలు పేద ముస్లీంలందరికి అందజేయాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులందరికీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రంజాన్ కానుకలను ఎక్కువ మందికి అదేవిధంగా చర్యలు తీసుకోవాలని మాజీకో-ఆప్షన్‌సభ్యుడు ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. బాబుమియా అన్నారు. బాబుమియా ఆధ్వర్యంలో గురువారం పరకాల ఆర్డీఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏటా పరకాల నియోజకవర్గానికి కేవలం రూ.3 లక్షలు, 1500 మందికి మాత్రమే రంజాన్ కానులను అందజేస్తున్నారని అవి సరిపోవడం లేదన్నారు. ఈ ఏడాదిలో జరిగే రంజాన్ పండుగకు మండలానికి లక్ష రూపాయల చొప్పున నిధులను మంజూరు చేసి, తోఫాలు 1000 మందికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం పేద ముస్లింలకు అందజేస్తున్న తోఫా ఇఫ్తార్ విందు ముస్లిం సోదరులందరికీ సక్రమంగా అందడం లేదని ఆయన వాపోయారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ముస్లిం సోదరులకు ఎలాంటి న్యాయం జరగడంలేదని ఆయన అన్నారు.

ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట పరకాల నియోజకవర్గ మైనార్టీ నాయకులు, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

వేసవిలో నీటిఎద్దడి రాకుండా చర్యలు

- నల్లాల బావివద్ద వాగులో నీటినిల్వకై చర్యలు



నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలో వేసవిలో నీటి ఎద్దడి సమస్య నివారించడానికి మున్సిపల్ అధికారులు నల్లాల బావి వద్ద వాగులో నీటి నిల్వకై చర్యలు చేపడుతున్నారు. ఇటీవల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టణంలోని నల్లాల బావి, ఫిల్టర్ బెడ్, వరమ్మతోట బావిని సందర్శించారు. తాగునీటి సమస్య రాకుండా ముందస్తుచర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు పాకాలవాగులో ఎక్స్‌వేటర్‌తో గుర్రపు డెక్కలు, గడ్డిని తొలగించి పంప్‌హౌజ్‌కు సరిపడా నీటి నిల్వకై తవ్వకాలు చేపట్టారు. పంప్ మోటర్‌లను నిరంతరం పనిచేసి పట్టణంలోని అన్ని వార్డులకు నీటి సరఫరా అందేలా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

నేడు తైబజార్, షాపింగ్ కాంప్లెక్స్ వేలం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు తైబజార్, షాపింగ్ కాంప్లెక్స్ ల వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి ఎం.శంకర్, పంచాయతీ కార్యదర్శి రఘు గురువారం తెలిపారు. తైబజార్ 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు వసూలు చేయు అధికారం వుంటుందని ఈ వేలంపాట నేడు శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వేలంపాటదారులు రూ.లు 50 వేలు తగిన డిపాజిట్, టెండర్ షెడ్యూల్ ధర రూ.500లు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని 20 షాపింగ్ కాంప్లెక్స్ లకు పాతవి 4, కొత్తవి 16 గదులకు నేడు ఉదయం 12 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పాటలో పాల్గొనే వారు రూ.లు 25 వేలు డిపాజిట్ చెల్లించి రశీదు పొందిన తదుపరి వారు పాటకు అర్హులుగా వుంటారని తెలిపారు. తగు నియమ నిబంధనల మేరకు పరిగణలోకి తీసుకుని పాటలు ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు.

చార్టెడ్ అకౌంట్స్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ బ్రాంచ్ ఆఫ్ ఎస్ఆర్ఐసిఐసిఏఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా హైదరాబాద్, కరీంనగర్ బ్రాంచ్ సంయుక్త ఆధ్వర్యంలో ఒకరోజు సిపిఈ సెమినార్ నిర్వహించడం జరిగింది. బ్యాంక్ ఆడిట్స్ పై జరిగిన ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా ఐసిఏఐ అధ్యక్షులు సిఏ.రంజిత్ కుమార్ అగర్వాల్ హాజరై ప్రారంభించగా వరంగల్ బ్రాంచ్ పూర్వ అధ్యక్షుడు ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ సిఏ పి.వి నారాయణరావు స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులు సిఏ, భగవాన్‌దాస్ ముందాడ, కార్యదర్శి సీఏ మాదారపు సుజిత్, పలువురు వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన సిఏలు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-దామెర

గురువారము ఉదయము పసుల అర్జున్ తండ్రి కుమారస్వామి వయసు 26 సంవత్సరాలు గ్రామము మరి పెల్లి గూడెం మండలం కమలాపూర్. ఇతను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ ఇసుక రవాణా చేస్తూ దామెర మండలంలోని కోగిల్వాయి గ్రామ శివారులో అమ్మడానికి ప్రయత్నించగా దామెర ఎస్సై కొంక అశోక్ తన సిబ్బందితో వెళ్లి ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి అతనిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
2
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com

ఓటుహక్కు కలిగిన ప్రతీ ఓటరు ఓటు వేసేలా చూడాలి : ట్రైనీ కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

ఓటుహక్కు కలిగిన ప్రతి ఓటరు ఎన్నికల్లో ఓటు వేసే విధంగా చైతన్యపరచాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్వీప్ ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్మెంట్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఓటరు చైతన్య కార్యక్రమాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్ర మాలను నిర్వహించాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో ఓటింగ్ శా తాన్ని పెంచేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలనునిర్వహించాలన్నారు. ఓటరు చైతన్యంపై పలు అవగాహన కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్లు చేపట్టాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి రమాకాంత్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యంపై కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటును ఎన్నికల్లో వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో వైవి.గణేష్, జీడబ్ల్యూఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, మెప్మా పీడీ భద్రు నాయక్, డీడబ్ల్యూవో మధురిమ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

కనీస వేతనాల జీవోలను సవరించండి

ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.రామస్వామి



నవతెలంగాణ-సుబేదారి

పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల పెంపుదల జీవోలను సవరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి, ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముక్కెర రామస్వామి జిల్లా కార్మిక శాఖ అధికారులను కోరారు. ఆల్‌షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిస్టిక్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ అధికారి రమేష్‌కు కనీస వేతనాలజీవోను సవరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం రామస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ 1948 కనీస వేతనాల చట్టం ఆధారంగా కనీసవేతనాలు నిర్ణయిస్తూ 2024 జనవరి 29న ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసి 2024 మార్చి 31 లోపు అభ్యంతరాలు సూచనలు తెలియజేయమని కార్మిక సంఘాలకు జీవోలను పంపారన్నారు. జీవోలను పరిశీలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచలేదని ఈ నిర్ణయం కార్మికుల పొట్టకొట్టే విధంగా ఉందన్నారు. కార్మికులకు కనీస అవసరాలకు అనుగునంగా వేతన సవరణ పరిగణలోకి తీసుకోలేదన్నారు. కార్మిక సంఘాల డిమాండ్లను పక్కనపెట్టి కనీస వేతనాల మండలి సూచనలు పట్టించుకోలేదని యాజమాన్యాల సంఘాలకు తలొగ్గినట్లు ఉందన్నారు. పాత జీవో మూల వేతనాన్ని పెరిగిన డిఏ పాయింట్ల రేట్లు కలిపి కొత్త మూల వేతనం నిర్ణయించడంతో కార్మికుల వేతనాలకు ఏమాత్రం పెరగక పోగా పెరిగిన ధరల ప్రకారంగా చూస్తే మరింతగా తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా శాస్త్రీయంగా కనీస వేతనాలు నిర్ణయించాలని కోరుతున్నామన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు రూ.26వేలకు తగ్గకుండా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కార్మికుల బాధలను కష్టాలను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీవోలను సవరించి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన ఉధతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణం గుమాస్తాల సంఘం నాయకుడు ఎస్‌కే.మహబూబ్, రాఘవులు, పెండెం కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను ఉన్నత స్థాయికి తీసుకురావాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ఆడపిల్లలను ఉన్నత స్థాయిలోకి తీసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత అని స్త్రీ శిశు, సంక్షేమ శాఖ మిషన్ కో-ఆర్డినేటర్ కళ్యాణి అన్నారు. మండలంలోని ముల్కనూరు 3వ అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం బేటిబచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని భ్రూణ హత్యలకు పాల్పడడం నేరమన్నారు. ఆడ, మగపిల్లలు ఇద్దరు సమానమే అనే భావన తల్లిదండ్రులు కలిగి ఉండాలని సూచించారు. లింగ వివక్ష చూపడం బాధ్యతా రాహిత్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీల ఏఎన్ఎం స్వరూప, అంగన్వాడీ టీచర్లు రాధిక, లలిత, శోభారాణి, రజిత, సరోజన, రాధ, రమాదేవి, అన్నపూర్ణ, ఆశా కార్యకర్తలు జ్యోతి, స్వరూప, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

కరెంటు మోటార్ల దొంగల అరెస్ట్ : ఏసీపీ



నవతెలంగాణ-డెస్క్

ఇటీవల కాలంలో వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటార్లను దొంగలించిన దొంగలను పట్టుకొని అరెస్టు చేసినట్లు డిసిపి రవీందర్ తెలిపారు. గురువారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏసిపి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా డిసిపి రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని నడి కూడా బస్టాండ్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న రెండు కార్లను ఆపి తనిఖీ చేసి అందులోని వ్యక్తులను ప్రశ్నించడంతో పొంతనలేని సమాధానం చెప్పడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా కరెంటు మోటార్ల దొంగతనం చేశామని చెప్పడంతో అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల కథనం ప్రకారం హనుమకొండ జిల్లాకు చెందిన బండారి అనిల్ కుమార్, టేకుమట్ల మండలం రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన మాటూరి అరవింద్, మొగుళ్లపల్లి మండలం కొరికిశాల గ్రామానికి చెందిన సరిగొప్పుల సాయితేజ, కమలాపురం హరీష్, మరో బాల నేరస్తుడు కలిసి జల్సాలకు అలవాటుపడి రైతుల పొలాల వద్ద ఉన్న మోటార్లను దొంగతనం చేసి వచ్చిన డబ్బులను జల్సాలకు ఖర్చు చేయడం ఆనవాయితీగా మారింది ప్రధాన నిందితుడు తన మిత్రులతో బండారి అనిల్ కుమార్ ఐటిఐ మెకానిక్ అనుభవం ఉండడంతో సులభంగా డబ్బు సంపాదించవచ్చని మార్గంతో మిత్రులను మచ్చిక చేసుకుని ఒకరికి తెలవకుండా మరొకరికి డబ్బులు ఎర చూపిస్తూ కరెంటు మోటార్ల దొంగతనం చేస్తున్నామని తెలిపారు.

ఈ విషయంపై ఏసీపీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో సీఐ రవి రాజా తన పోలీస్ సిబ్బందితో పూర్తి ఇన్వెస్టిగేషన్ చేయడంతో రెండు కారులను కిరాయి తీసుకొని రోజు ఎవరూ లేని వ్యవసాయ బావుల వద్ద వెళ్లి రాత్రి సమయాల్లో ఆ కరెంటు మోటార్లు దొంగలించేలా ప్రణాళిక వేసేవారని ఆ మోటార్లను వరంగల్‌లోని యాజమానికి అమ్మేవచ్చిన డబ్బుతో తన మిత్రులకు కొంత ఇస్తూ మిగతా డబ్బుతో జల్సాలు చేసేవారని తెలిపారు.

నిందితుల నుండి 11 మోటర్లు, 54 కిలోల కాపర్ వైరు, రెండు కార్లు, 4 సెల్‌ఫోన్లతో సుమారు రూ.14,19,400లు ఉంటుందని కరెంటు మోటార్ల దొంగతనానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్టు డీసీపీ రవీందర్ తెలిపారు. దొంగలను చాకచక్యంగా అరెస్టు చేసేందుకు ప్రతిభ కనబరిచిన సీఐ రవిరాజా, ఎస్సై రమేష్ తో పాటు పోలీసు సిబ్బంది భాస్కర్, కృష్ణకుమార్, దేవేందర్, నాగరాజు, కె.నాగరాజు, వి.భాస్కర్, సీహెచ్.సుధాకర్, రామన్న, రవీందర్‌లను అభినందించారు.

గుడిసెవాసులకు పట్టాలిచ్చి పక్కాగృహాలు నిర్మించాలి



- మత సంస్థలకు ప్రభుత్వ భూమి కేటాయింపును రద్దు చేయాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలకు వెంటనే పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట మండలంలోని న్యూశాయంపేట కందులబండ ప్రాంతంలో సర్వేనెంబర్ 579 గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి ఇళ్లపట్టాలివ్వాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులు, ఇంటి పనివారు, చెత్తను సేకరించి జీవించే వారు, నిలువనీడ లేనటువంటి పేద ప్రజలు గత రెండేళ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తుండగా ఆ గుడిసెలను ప్రభుత్వం రెండుసార్లు దౌర్జన్యంగా తొలగించగా, గుర్తుతెలియని దుండగులు నాలుగుసార్లు దౌర్జన్యంగా కూల్చడం, కాల్చడం జరిగిందన్నారు. దీంతో కూలీపనులపై ఆధారపడి పూటగడుపుకునే నిరుపేదలు వేలాది రూపాయలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కష్టాలను ఓర్చుకొని ఆర్థికంగా నష్టపోయి తిరిగి గుడిసెలను నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదప్రజలకు వెంటనే పట్టాలిచ్చి పక్కా గహాలు నిర్మించాలని ఆయన కోరారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం షాదిఖానాకు కొంత భూమిని కేటాయించగా అక్కడకట్టడాలు చేపడుతున్నారని, ఈ భూ కేటాయింపు గతంలో మతసంస్థలకు ప్రభుత్వ భూములను కేటాయించ వద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని ఆ కేటాయింపులు తక్షణమే రద్దుచేయాలన్నారు. సుప్రీం తీర్పుకు విరుద్ధంగా కడుతున్న కట్టడాన్ని నిలిపివేసి, ఆ భూమిని పేద ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు.

అంతేకాక అదే సర్వే నెంబర్‌లో 20 గుంటల భూమిని కార్మిక భవనానికి గత ప్రభుత్వం కేటాయించిందని, గుడిసేవాసులకు పట్టాలిస్తామని హామీ ఇస్తూనే మోసపూరితంగా ఇలాంటి కేటాయింపులు చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేటాయింపులను తక్షణమే రద్దుచేసి, ప్రజలకు నివాసయోగ్యంగా ఉన్న భూమిని కార్మిక భవనానికి 20 గుంటలు కాకుండా 5 గుంటలు మాత్రమే కేటాయించి మిగతాది పేద ప్రజలకు పంచాలని చుక్కయ్య ప్రభుత్వాన్ని కోరారు.

శాయంపేట ప్రాంతంలోని ఎమ్మార్పీఎస్ కు చెందిన సంఘం వారు ఆ భూమి వారిది అని గత ఫిబ్రవరి నెలలో పేదల గుడిసెలను దౌర్జన్యంగా ధ్వంసం చేసి సీపీఎం పార్టీ జెండాలను తీసివేయడంతోపాటు ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన హద్దులు తొలగించారన్నారు. కబ్జాదారుల నుండి రక్షించి పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, సంటి రవి, తోట్టే మల్లేశం, భూ పోరాట కమిటీ సభ్యులు శిరీష, సుజాత, విమల, భాగ్యలక్ష్మి, రాజు,వినోద, అనూష, పద్మలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఎంసిఎంసి, మీడియా పాయింట్ ప్రారంభం



నవతెలంగాణ-సుబేదారి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ఎంసీఎంసీ, మీడియా సెంటర్లను కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంసిఎంసి, మీడియా సెంటర్లలో విధులు నిర్వర్తించే సిబ్బందితోపాటు అక్కడ ఏర్పాట్లను గురించి సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జివి.భానుప్రసాద్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి ఇప్పటి వరకు ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా ? అని సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులకు సంబంధించిన సమాచార నివేదికను ఎన్నికల విభాగానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ భూపాల్ రెడ్డి, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, ఎంసీఎంసీ సభ్యులు శివకుమార్, సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు ప్రకృతి ఆధారం

- రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి సురేఖ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రకతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే, మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమిం చేందుకు ప్రేరణ లభిస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకతితో మమేకమై జీవించడమే అర్థవంతమైన జీవితమన్నారు. మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అడవులను సంరక్షించుకునే దిశగా ప్రజలకు అవగాహన కలిగించే నిమిత్తం ప్రతి యేడు మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అడవుల ప్రాముఖ్యత, అడవులతో మనిషికున్న అనుబంధం, అడవుల సంరక్షణకు అనుసరించాల్సిన కార్యాచరణ, అడవులను సంరక్షించుకోకపోతే తలెత్తె విపత్కర పరిస్థితులను అటవీ దినోత్సవం సందర్భంగా అవలోకనం చేసుకోవాల్సిన అవసరమున్నదని మంత్రి అన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఈ యేడు అడవులు మరియు ఆవిష్కరణలు మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు థీమ్ తో ప్రపంచవ్యాప్తంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని మంత్రి తెలిపారు.

వన్య ప్రాణులకు ఆవాసాలైన అడవులను కాపాడుకుంటేనే జీవవైవిధ్యం వర్ధిల్లుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టే చర్యలకు ప్రజలు కూడా తమవంతు సహకారం అందిస్తేనే అడవుల విస్తీర్ణంలో వద్ధి నమోదవుతుందని, ఈ దిశగా ప్రజలు కలిసి రావాలని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో 24.05 శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానం ప్రకారం 33 శాతానికి పెంచే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. ఓ వైపు ఉన్న అడవులను సంరక్షించుకుంటూనే, మరోవైపు అటవీ సంపదను పెంచేందుకు సమర్పణ, సంకల్పంతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరిత యజ్ఞంలో భాగస్వాములైన అటవీ శాఖ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, పౌరసంఘాలు, ప్రజలకు మంత్రి కొండా కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటస్వామి జీవితాన్ని ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలి



- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్

నవతెలంగాణ-హనుమకొండ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి ఎనలేని పోరాటాలు చేసి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ అన్నారు. గురువారం యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘ నం గా నివాళులర్పించారు. అనంతర జరిగిన ఈ సమావేశానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఏం సదాశివరెడ్డి, తాటికాయల కుమార్‌లు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే సోమశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో అప్పారావు వెంకటస్వామి చేసిన పోరాటాలు, వారి జీవితం ఈనాడు ఉపాధ్యాయులకు ఎంతో ఆచరణీయమన్నారు. తన జీవితమంతా ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితం చేశారని వారి పోరాట ఫలితంగా అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. ఈ సమావేశంలో సంఘం వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన కార్యద ర్శులు పెండెం రాజు, సి.సుజన్ ప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. రవీందర్‌రాజు, మేకిరి దామోదర్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్.మల్లిక్, పాక శ్రీనివాస్, కే. రవీందర్, కపి చంద్రయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, రేణుక, నారా శ్రీనివాస్, టీవీ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికూలీల పని దినాలను, కూలీరేట్లను పెంచాలి



నవతెలంగాణ-దామెర

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం భారత రాజ్యాంగం ద్వారా ఆగస్టు 25న 2005లో అమల్లోకి వచ్చినది దీని ద్వారా దారిద్ర రేఖకు దిగువన ఉన్న నైపుణ్యం లేని వయోజనులందరికీ పనిని కోరిన వారికి ప్రతి ఆర్థిక సంవత్సరంలో 100 పని రోజులు కనీస వేతనం వచ్చే విధంగా చట్టపరమైన హామీ ఇవ్వడం జరిగినది. ఈపథకం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పనిచేయాల్సి ఉంటుంది. ఈ పథక ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పని దొరకక ఆకలి చావులు లేకుండా వలసల నివారణ కోసం ధనిక పేద అంతరాలు లేకుండా వ్యవస్థలను తగ్గించేందుకు ఉపయోగపడుతుంది. ఈ పథకం ఉద్దేశం బాగున్నప్పటికీ ఆచరణలో ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో అలసత్వం వలన ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందిగానే మారుతున్నది.

ఈ పథకం ద్వారా చేపడుతున్న పనులు రోడ్ల నిర్మాణం, సామాజిక అడవుల పెంపకం ,ఫామ్ పాంట్స్, రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటి వాటిని సంరక్షించడం, చెరువుల పూడిక తీయడం మొదలైన సామాజిక పనులను చేస్తున్నారు. వేసవిలో ఎక్కువగా చెరువుల పూడిక తీత పనులను చేస్తున్నారు ఒక క్యూబిక్ మీటర్‌కి రూపాయలు రూ.272 వేతనం ఇస్తున్నారు. అనగా ఒక రోజుకి కానీ ఇది ఆచరణలో సాధ్యం కావడం లేదు రోజు పని చేసినందుకు 150 నుండి 200 రూపాయలు మాత్రమే చెల్లుబాటు అవుతున్నది. ఇది కూడా ప్రభుత్వము డబ్బులను విడుదల చేసినప్పుడు మాత్రమే 10 నుండి 15 రోజులు లేక ఒక నెల రోజుల సమయం పడుతున్నది దీనివలన కూలీలు మరి అప్పుచేసి పనులకు వస్తున్నారు. ఈ కూలి రేట్ల కన్నా వ్యవసాయ పనులకు వెళ్లిన వారికి ఎక్కువగా రేట్లు వస్తున్నవి కానీ వ్యవసాయం పనులు అందరికీ దొరకవు నిత్యవసరాల ధరలకు అనుకూలంగా ఉపాధిహామీ కూలీల రేట్లను పెంచాలని, 100 రోజులే కాకుండా పని దినాలను 200 రోజులకు పెంచాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ఉపాధిహామీ చట్టంలో చెబుతున్నట్లుగా సౌకర్యాలను కల్పించినట్లయితే ప్రభుత్వాల లక్ష్యాలు సాధించవచ్చు.

కూలి రేట్లు పెంచాలి : బండి భాగ్య, దమన్నపేట



నిత్యవసర వస్తువులైన పప్పులు,ఉప్పులు కూరగాయలు ధరలు విపరీతంగా పెరిగాయి. మా కూలి మాత్రం రూ.150 నుండి రూ.200 వస్తే ఏ మూలకు సరిపోతా లేవు. రూ.500లకు పెంచాలి .ఎండకు ఎండి మాడిపోతానం, మాకు పైన టెంటు లాంటి నీడనిచ్చే ఏర్పాటు చేయాలి. పని చేసిన ఒకటి రెండు రోజుల లోనే డబ్బులు ఇచ్చేటట్లు ఏర్పాటు చేయాలి.

పనిముట్లు కనిపించాలి : బాకారపు రామరాజు, దమ్మన్నపేట



మేము రోజు పని చేస్తున్నాం గడ్డపారలు ఇతర పనిముట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం గడ్డపారలు, పారలు, డబ్బాలు ఏర్పాటు చేయాలి. పని దినాలు వంద రోజులు కాకుండా 150 రోజులకు పెంచాలి. అంతేకాకుండా పనిప్రదేశాల్లో సౌకర్యాలు, క్యూబిక్ మీటరు రేట్లు పెంచాలి.

గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ కమిటీ



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ ను హన్మకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి. శ్రీనివాస్‌రావులు గురువారం మర్యా దపూ ర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేసి హనుమకొండ రెడ్ క్రాస్ సేవాకార్యక్రమాలు గురించి వివరించారు. అనంతరం తెలంగాణ రెడ్ క్రాస్ కార్యక్రమాలపై జిల్లా చైర్మన్లు, రాష్ట్రపాలకవర్గ సభ్యులతో నిర్వహించిన సమీక్షలో గవర్నర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు రెడ్‌క్రాస్ సొసైటీ వారు మంచి సేవలు అం దించాలన్నారు. ఇకముందు జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించాలని తెలిపారు. బ్లడ్ సెంటర్లలో రక్తం కొరత లేకుండా చూడాలి, అదే విధంగా ప్రకృతి వైపరీత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణ రెడ్‌క్రాస్ సొసైటీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశంలో మొదటి స్థానంలో ఉండే విదంగా తన వంతుగా సహాయ సహకారాలు అందచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బి.వెంకటేశం, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్‌మిశ్రా, సొసైటీ ప్రధానకార్యదర్శి కె.మదన్ మోహన్‌రావు, జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

ఆర్డీఓ డీఎస్ వెంకన్న



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని రెవెన్యూ డివిజనల్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీఎస్ వెంకన్న అన్నారు. గురువారం డివిజన్ కేంద్రం లోని తన కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో న్యాయసేవలు

జిల్లా జడ్జి రవీందర్ శర్మ



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

డివిజన్ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుతో ప్రజలకు న్యాయ సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లా జడ్జి రవీందర్ శర్మ అన్నారు. గురువారం ఆయన నూతన కోర్టు భవన సముదా యానికి అవసరమైన మౌళిక వసతులను పరిశీలించారు. మరో 15రోజుల్లో పనులు పూర్తి కాగానే కోర్టు సేవలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ జనార్దన్, ఆర్ఐ రవీందర్, న్యాయ వాదులు కనకం రమేష్, పిల్లి కార్తీక్, నీరటి కార్తీక్, గద్దె అనిల్ కుమార్, కమలాకర్ పాల్గొన్నారు.



ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలని, నివేదికలను రోజువారీగా అందజేయాలని డిప్యూటీ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఎంసి.సి., సోషల్ మీడియా, కంట్రోల్ రూమ్, కాల్ సెంటర్, ఎన్నికల నోడల్ అధికారులతో నిర్వహణ తీరుపై సమీక్షించారు. ప్రతి నియోజక వర్గానికి 3 ఫ్లైయింగ్ సర్వేలన్స్, 3 స్టాటిస్టికల్ సర్వేలన్స్, 3 వీడియో సర్వేలన్స్, చొప్పున 3 నియోజక వర్గాలకు 27 బందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనాలకు జి.పి.ఎస్. సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సోషల్ మీడియా టీమ్ రోజువారీ నివేదిక ఇవ్వాలన్నారు. కాల్ సెంటర్ నిరంతరాయంగా పని చేయాలని, నమోదైన కాల్స్ వివరాలు తెలియ జేయాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా నమోదైన ఫిర్యాదు ల వివరాల నివేదిక అందించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను విస్తతంగా చేపట్టాలని, ఓటు హక్కు విశిష్టత తెలియపర్చాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అనిల్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, ఈ.డి.ఎం.దుర్గారావు పాల్గొన్నారు.



'కొమ్మూరి'పై ఫిర్యాదు సిగ్గుమాలిన చర్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

నియోజకవర్గంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు వాళ్ల స్వార్థం కోసం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై గాంధీ భవన్‌లో కంప్లైంట్ చేయటం చాలా సిగ్గుమాలిన చర్య అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ అన్నారు. 20 ఏండ్లుగా చేర్యాల, జనగామ ప్రాంత ప్రజల సంక్షేమ కోసం పాటుపడిన ప్రతాప్‌రెడ్డిపై ఫిర్యాదు చేయడం బాధాకరమన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై ఫిర్యాదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, కొక్కలకొండ బాబు, మహేందర్, ఎద్దు నాగయ్య, హరీష్, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.



ఆకుకూరలు, చిరుధాన్యాల్లో పోషక విలువలు

నవతెలంగాణ-లింగాల గణపురం

ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలలో పోషక విలువలు ఎక్కువ ఉంటాయని, వీటితో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని డీడబ్ల్యూఓ జయంతి అన్నారు. గురువారం మండలంలోని బండ్ల గూడెం గ్రామంలో రైతు వేదిక భవనంలో మండల స్థాయి పోషణ పక్వాడా కార్యక్రమనికి ముఖ్య అతిథిగా డీడబ్ల్యూఓజే జయంతి పాల్గొన్ని మాట్లాడారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం చేసి సన్మానం చేశారు. అంగన్వాడీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ విక్టోరియా, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి ,ఎంపీఓ మల్లి కార్జున్, ఐసీడీస్ సూపర్‌వైజర్ బి సావిత్రి, హంసమ్మ, మెడికల్ ఆఫీసర్ డా కరుణాకర్, రాజు, ఏఈఓ స్పందన, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడాలి

నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం యువకులంతా ముందుకు తీసుకెళ్లాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకేష్‌యాదవ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ అధ్యక్షతన వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో 40ఏండ్లుగా పీడను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డిలు చరిత్రను తిరగ రాసారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తూచ తప్పకుండా అమలు చేసినట్టు పేర్కొన్నారు. పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని యూత్‌కు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు రవీందర్, కోఆర్డినేటర్ వెంకన్న, వివిధ గ్రామాలకు చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డిచర్ల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ పార్టీ వడిచర్ల గ్రామ శాఖను గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోతి రాములుగౌడ్‌ను, ఉపాధ్యక్షులుగా గండీ కార్తీక్, ఎండీ యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా సానిక భద్రయ్య, కార్యదర్శులు కొంగర స్వామి, కొలుపుల నరేష్, కోశాధికారిగా గుండా పాండు, సహాయ కార్యదర్శిగా కానిగంటి రవి, మానుపాటి ఎల్లయ్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా దూసర్ శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, మండల ఇంచార్జి సదానందం, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించాలి

పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల జనగామ నియోజకవర్గ, పట్టణ సమావేశం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మోపు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కేంద్రంలో అధికా రంలోకి రానివ్వకుండా అడ్డుకునేందుకు పార్ల మెంట్ ఎన్నికలలో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని తెలిపారు. దేశంలో మోడీ, బీజేపీల అంతిమ లక్ష్యం బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమేనని ఆరో పించారు. బీజేపీ న్యాయాన్ని, సమానత్వాన్ని, పౌరహక్కులను, ప్రజాస్వామ్యాన్ని ద్వేషిస్తుందని తెలిపారు. సమాజాన్ని విభజించడం, భావ ప్రకటనా స్వేచ్ఛను పరిమితం చేయడం, స్వతంత్ర సంస లను అణచివేయడం ద్వారా గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను సంకుచిత నియంతత్వంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాన్ని నిర్మూలించాలని కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రధాన స్రవంతి మీడియా ఇప్పటికే ప్రభుత్వ అనుకూల కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయింది అన్నారు. అది సర్కారు వాణిగా మారిపోయిందన్నారు. ఇక దేశంలో మత స్వేచ్ఛకు కూడా విఘాతం కలుగుతోందన్నారు. దేశ ప్రజల భవిష్యత్తు ఈ ఎన్నికల ఫలితాలపై ఆధార పడి ఉందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సమస్యలే తమ ఏజెండాగా పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహలియా, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్, ఎండీ అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, మంగ వీరయ్య, పందిళ్ళ కళ్యాణి, శాఖ కార్యదర్శిలు చీర రజిత, వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్, గుండె మల్లేష్, బోట్ల నాగరాజ్, మేడ ఆనందం, భూనాద్రి వెంకటేష్, జయ, చర్ప గల వెంకటేష్, కొన్ని శాంత, బండ రమాదేవి, సుధాకర్, పశులాది ఎల్లమ్మ, బిట్ల లక్ష్మి, తాండ్ర సునీత, బూడిది సంపత్, పసిలాది నరేష్, కోయల్‌కార్ శివ, ఏనుగుల కమల, అండాలు, బాలమణి, మమత, రేణుక పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

నవతెలంగాణ-సేషన్‌ఘన్‌పూర్

పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ సూచించారు. డివిజన్ కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న పది పరీక్షా కేంద్రాన్ని గురువారం స్వయంగా పరిశీలించారు. అక్కడ విద్యార్థులు సజావుగా పరీక్ష రాసేందుకు వీలుగా ఏర్పాట్లను పరిశీలించారు. పూర్తి స్థాయిలో గదుల్లో వెలుతురు ఉండేటట్లు చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మౌలిక సదుపాయాలతో పాటు వేసవి దష్ట్యా విద్యార్థినీ, విద్యార్థులకు తాగునీరు సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయనతో పాటు జిల్లా విద్యా శాఖ అధికారి రాము, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనగామ : పదో తరగతి వార్షిక పరీక్షల సరళిని పట్టణంలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలను పరిశీలించి సిఎస్‌డిఓలను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా పర్యవేక్షించాలని చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లను ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



జనగామ కలెక్టరేట్ : పదో తరగతి వార్షిక పరీక్షల సరళిని పట్టణంలోని స్టేషన్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలను పరిశీలించారు. మాస్ కాపీలు జరగకుండా పర్యవేక్షించాలని చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లలను ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

నూతన విద్య విధానం రద్దు చేయాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్

నవతెలంగాణ-బయ్యారం

మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ తెలిపారు. గురువారం పీడీఎస్‌యూ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మస్తాన్, జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ భగత్‌సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో బీజేపీ మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా యువతరం, విద్యార్థిలోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారతజాతికి అంకితం ఇచ్చారని పేర్కొన్నారు.ఉరితాడును ముద్దాడి అమరులయ్యారని, వారి స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో విఫలమయ్యాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమానత్వం, సమసమాజం కోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15నుండి 30వరకు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్‌ల వర్ధంతులను పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో జరపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి కొత్త సికేస్, రామకృష్ణ, ప్రభు ప్రణయ్ పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కి నిరసన

నవతెలంగాణ-దేవరుప్పుల

పెద్ది కష్ణమూర్తిగౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా తిరిగి నియమించాలని డిమాండ్ చేస్తూ ఉప్పుల బాబు అనే కార్యకర్త గురువారం సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశాడు. కష్ణమూర్తిగౌడ్‌ను మండల అధ్యక్షుడిగా నియమించేంత వరకు సెల్ టవర్ దిగనని డిమాండ్ చేశాడు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన కష్ణమూర్తిగౌడ్‌ను కాదని నల్లా శ్రీరామ్‌ను నియమించడం సరికాదన్నారు. తక్షణమే పాలకుర్తి నియోజకవర్గ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఝాన్సిరెడ్డి స్పందించాలని కోరారు. ఘటన స్థలానికి ఎస్సై చెన్నకేశవులు, సిబ్బంది హుటాహుటిన చేరుకొని ఎమ్మెల్యేతో మాట్లాడిస్తానని చెప్పినప్పటికీ కిందకు దిగలేదు. పెద్ది కష్ణమూర్తి ఫోన్ చేసి సముదాయించడంతో కిందకు దిగాడు.

మొరం, ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

జేసీబీ, ట్రాక్టర్ల సీజ్, ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై కంకల సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కొన్నే గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు పెట్రోలింగ్ నిర్వహించి మొరం ట్రాక్టర్లను, ఒక జేసీబీని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. జేసీబీ ఓనర్ వేముల లక్ష్మణ్‌గౌడ్‌తో పాటు ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లు చెరుకు కష్టారెడ్డి, పసుల గురులింగంలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇకపై ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా మొరం, ఇసుక, కలప తరలిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఒక ట్రాక్టర్, ట్రాలీ ఆటోని కుందారం క్రాస్ రోడ్ వద్ద గురు వారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. యశ్వంతపూర్ వాగులో నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పోలీసులు ప్రెటోలింగ్ నిర్వహించంగా ఒక ట్రాక్టర్, ట్రాలీ ఆటో పట్టుకుని సీజ్ చేసినట్టు పేర్కొన్నారు.



అప్పారి వెంకటస్వామి సేవలు శ్లాఘనీయం

యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు

నవతెలంగాణ జనగామ

ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా తమ ఉద్యోగాన్ని సైతం వదులుకుని అనేక సౌకర్యాలు నేడు ఉపాధ్యాయులు పొందేలా కషిచేసిన అప్పారి వెంకటస్వామి సేవలు శ్లాఘనీయమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతి కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక ప్రాతినిధ్యాలు, పోరాటాలు చేసిన ఫలితంగా నేడు సౌకర్యాలు అనుభవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కష్ణ, వివిధ మండలాల బాధ్యులు. అగయ్య, గుండె కనకయ్య, శ్రీనివాస్, ఉప్పలయ్యరవీందర్ తదితరులు పాల్గొన్నారు.



అనుమతి లేని నిర్మాణాలపై డీపీఓ విచారణ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

అనుమతి లేని నిర్మాణాలపై డీపీఓ, ఈఓ అలసత్వం వహించక, సత్వరమే విచారణ చేపట్టాలనే హై కోర్టు ఇచ్చిన నోటీసుల ఆదేశానుసారం మండలంలోని శివునిపల్లి, ఇప్పగూడెం గ్రామాల్లో అనుమతి లేని నిర్మాణాలపై గురువారం డీపీఓ విచారణ జరిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. న్యాయస్థానం సూచించిన విధంగా రికార్డుల్లో పొందుపర్చిన వివరాలు పరిశీలించామని, త్వరలోనే హైకోర్టుకు నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ వరప్రసాద్, ఈఓ శ్రీకాంత్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నల్లా శ్రీరామ్ నియామకమైన సందర్భంగా మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు అధ్యక్షతన మండలకేంద్రంలోని అక్షర గార్డెన్‌లో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝన్సిరెడ్డిపై కొంతమంది అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, తప్పుడు ప్రచారాలను మానుకోవాలని ఆయన హెచ్చరించారు. 32 గ్రామాలలో 22మంది గ్రామ పార్టీ అధ్యక్షులు ఏకపక్ష తీర్మానం చేసి వారి అభిప్రాయాన్ని తెలుసుకొని తనను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారని తెలిపారు. ఆయా గ్రామల పార్టీ నాయకులు అనేక సార్లు మండల అధ్యక్షుడిపై అనేక సార్లు మా నాయకురాలికి ఆరోపణలు చేశారని, ఎన్నిసార్లు హెచ్చరించినా అతని ప్రవర్తన మార్చుకోక పోవడంతో అతని స్థానంలో తనను నియమించారని పేర్కొన్నారు. అతనిని పార్టీ నుంచి బహిష్కరించలేదని, జిల్లా స్థాయిలో మంచి పదవి ఆయనకు ఇచ్చే అలోచనలో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేశ్, సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఉప్పుల సురేష్‌బాబు, ఓడపెల్లి రవీందర్, తోటకూరి పాండు కష్ణ,నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేశ్ నాయక్,ఆవుల సురంజన్‌రెడ్డి, రెడ్డిరాజుల రమేశ్, మహ్మద్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు 99.90శాతం మంది హాజరు

నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్

10వ తరగతి పరీక్షలకు మూడోరోజు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 41 పరీక్ష కేంద్రాల్లో 99.90 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారికి రాము గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6,698 మంది విద్యార్థులకుగాను 6,691 మంది విద్యార్థులు హాజరయ్యారని, 7గురు విద్యార్థులు గైరాజరైనట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సాంఘిక సంక్షేమ శాఖ స్టేషన్ఘన్పూర్ గురుకుల పాఠశాలను, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్టు వివరించారు. మూడో రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సతీష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియోజకవర్గ కేంద్రానికి చెందిన కొలిపాక సతీష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సాగుతున్న నాయీ బ్రాహ్మణులు సమైక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ అనుబంధ సంఘంగా ఏర్పడి రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నాయీ బ్రాహ్మణ సమాజ పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న, కమిటీ సభ్యులు వెంకటస్వామి, శ్రీనివాస్, శ్రీహరి డాక్టర్ దయానంద్, విజేందర్, ఏకాంబరంజ్ తదితరులకు కతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా వెంకటయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధీగా (స్టేషన్‌ఘన్‌పూర్) నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్) ఎడ్ల వెంకటయ్యని నియమించినట్లు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

స్వీప్ అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పార్లమెంటు ఎన్నికల్లో స్వీప్ అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డీఆర్‌డీఓ పురుషోత్తం హాజరై 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన వారు 100శాతం ఓటు వేసేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల చేత ఓటరు అవగాహనపై ఎస్సే రైటింగ్ కాంపిటేషన్, డ్యాన్స్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల తహసిల్దారు దామోదర్ , డిఆర్డిఏ డిపిఎం రాజు, ఏపీఎం రాజీర్, సీసీ వెంకటనారాయణ అశోక్ పాల్, శ్యాము టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్

నవతెలంగాణ-బయ్యారం



టీపీటీఎఫ మండల ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కమిటీ కార్యదర్శి కె.ఉప్పలయ్య తెలిపారు. గురువారం మండల సబ్ కమిటీ సమావేశం ఎస్.కే. మీరా ఆదక్షతన జరిగింది. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ మతి చెందిన ఎం.శ్రీనివాసరెడ్డి సేవలను కొని యాడారు. ఉద్యమ అవసరాల రీత్యా మండల ప్రధాన కార్యదర్శిగా రామ ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు టి. రమేష్, కె. హనుమంతు, ఆర్. వెంకటేశ్వర్లు, బి. లక్షయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ ఆఫీస్‌కు తప్పిన అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయానికి అగ్నిప్రమాదం తప్పింది. గురువారం స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. మధ్యాహ్నం సమయంలో గాలి బాగా వీచడంతో కరెంటు వైర్లు ఒకదానికి ఒకటి అంటుకొని మంటలు ఎగిసిపడ్డాయి. మంటలు చెట్లకు అంటుకుని మున్సిపల్ కార్యాలయం వెనుక గోడ దగ్గర వరకు మంటలు వ్యాపించడంతో దట్టమైన పొగలు అలుముకుని మంటలు లేచాయి. దీంతో కార్యాలయ సిబ్బంది ఆందోళన గురయ్యారు మున్సిపల్ కార్యాలయం సిబ్బంది స్పందించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఏమాత్రం ఆలస్యం జరిగినా మున్సిపల్ కార్యాలయంలోలోకి మంటలు వ్యాపించేవని వారు తెలిపారు. దీంతో తీవ్ర నష్టం జరిగేదని సిబ్బంది, స్థానికులు తెలిపారు. ఎండాకాలంలో ప్రజలు అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక సిబ్బంది సూచించారు.



అంగన్‌వాడీల్లో ఘనంగా పోషణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని రామచంద్రపురంలో అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ సమతుల్య ఆహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రక్తహీనతను నివారించాలంటే కిషోరప్రాయం నుంచే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ శోభా అన్నారు. తొర్రూరు ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న ఒకటో సెంటర్లో పోషణ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాలు. పాలతో చేసే పదార్థాలు తదితర పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ సుకన్య, అంగన్వాడి టీచర్లు లలిత, సాంబలక్ష్మి, ఫిరోజా, ప్రమీల, వైద్య సిబ్బంది వెన్నెల, ఆశ వర్కర్లు, గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండలంలోని వావిలాల అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయా సెక్టర్ సూపర్వైజర్లు ఉషారాణి మల్లీశ్వరి నాగమణి, విజయలు తెలిపారు. వావిలాల సెక్టర్ పరిధిలోని గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు శ్రీమంతాలు అన్నప్రసన అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో నెల్లికుదురు మండలం సూపర్వైజర్లు, మల్లేశ్వరి, విజయ, నాగమణి, వావిలాల పంచాయతీ సెక్రెటరీ నాగజ్యోతి, ఏఎన్ఎం వసంత, వావిలాల సెక్టార్ అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



లక్ష్మీనారాయణకు రాజ్యసభ సీట్ కేటాయించాలి

ఎల్‌హెచ్‌పీఎస్ ఏక్ మత్రో వ్యవస్థాపక అధ్యక్షుడు మంగీలాల్

నవతెలంగాణ-బయ్యారం

టీపీసీసీ సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్‌కు రాజ్యసభ సీటు కేటాయించాలని ఎల్‌హెచ్‌పిఎస్ ఏక్ మత్రో వ్యవస్థాపక అధ్యక్షుడు వాంకుడోత్ మంగీలాల్‌నాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీపీసీసీ సభ్యులు డాక్టర్ లాకవత్ లక్ష్మీనారాయణనాయక్ 35ఏండ్లుగాకాంగ్రెస్ పార్టీని నమ్ముకొని అనుచర వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. అతని భార్య ధనవంతి 2006 నుండి 2011వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్‌గా ఎనలేని సేవలు అందించారని, 2018 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జిగా కొనసాగారని అన్నారు. డాక్టర్ లక్ష్మీనారాయణ ఎంబీబీఎస్ డీసీహెచ్, ఎంఎస్ జనరల్ సర్జన్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారని తెలిపారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో అనర్గలంగా మాట్లాడగల సామర్థ్యం ఉందని, మన తెలంగాణ సమస్యలను రాజ్యసభ సభలో వినిపించి బయ్యారం ఉక్కు నిర్మాణానికి పాటు పడతారని తెలిపారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించాడని, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గంలో ఉన్న తండాలను గూడెంలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని కొన్ని పరిష్కరించారని పేర్కొన్నారు. డాక్టర్ లాకవత్ లక్ష్మి నారాయణనాయక్ లంబాడి సామాజిక వర్గం నుండి అవకాశం కల్పిస్తే అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో నాయకులు బావుసింగ్, అర్జున్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ చెత్తా చాటాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్‌యాదవ్ అన్నారు. మండలంలోని పోలెపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో తొర్రూరు మండలం నుంచి కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక ఓట్లు వచ్చేలా యువత కషి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 4గ్యారంటీల ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వరంగల్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.

యథేచ్ఛగా అక్రమ కలప వ్యాపారం..!

చోద్యం చూస్తున్న ఫారెస్ట్ అధికారులు

సంబంధిత అధికారుల తీరుపై మండల ప్రజలు విస్మయం

నవతెలంగాణ- మరిపెడ



మరిపెడ మండల పరిధిలోని కలప అక్రమ వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోంది. కొంత మంది కలప వ్యాపారస్తులు అక్రమ సంపాదనే ధ్యేయంగా ఇష్టరీతిగా చెట్లను నరికి ఇటుక బట్టీలకు, టింబర్ డిపోకు తరలిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన కలప వ్యాపారస్తులు పాగా వేసి చెట్లను మొత్తం నరికేస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వం హరితహారం పేరుతో చెట్ల పెంపకానికి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే మరో వైపు కలప వ్యాపారులు మాత్రం అక్రమంగా గుట్టలు, పుట్టలలో ఉన్న పెద్దపెద్ద చెట్లు నరికేస్తూ సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. దీంతో యాప, తుమ్మ, చింత, నవీలేనారా తదితర చెట్లను నరికి ఇటుక బట్టీలకు, టింబర్ తరలిస్తున్నట్లు ప్రజల బాహాటంగా చర్చించుకుంటున్నారు. చెట్లను నరికేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకునే నాథుడే లేడా ! అని సంబంధిత శాఖాధికారులపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కలప అక్రమ రవాణా వ్యాపారులతో అధికారులు కుమ్మక్కై, పట్టీపట్టనట్టు వ్యవరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా చెట్లను నరికే వ్యాపారులపై అధికారులు చర్యలు తీసుకుని, చెట్ల నరికివేతను నిలిపేయాలని కోరుతున్నారు.

- వాల్టా చట్టానికి తూట్లు

ఏ కేటగిరి చెట్లయినా నరికేస్తే సంబంధిత ఫారెస్టు అధికారి దగ్గర అనుమతి తీసుకోవాలి. మినహాయింపు ఉన్న చెట్లు అయితే సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే చెట్టు కొట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. డీఎఫ్ఓ అనుమతిచ్చే ముందు నిబంధనలను పరిశీలించాలి. పట్టా భూములు చెట్టు ఉంటే ఒకవిధమైన అనుమతి ఉంటుంది. అటవీ భూమిలో చెట్టు ఉంటే ఒక విధమైన అనుమతులు ఉంటాయి. అయితే అనుమతి లేకుండా చెట్లు నరికేస్తే చట్టరీత్యా నేరం కింద కేసు నమోదు చేసే అవకాశం ఉంటుంది. 5వేల నుంచి రూ.50 వేల వరకు జరిమానా విధిస్తారు. కొట్టిన చెట్టును మరోచోటకు తరలించకూడదనే నిబంధనలన్నీ ఉన్నప్పటికీ ఇవేమీ పట్టించుకోకుండా కలప వ్యాపారులకు అధికారులు కొమ్ముకాస్తూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయిలో వాల్టా చట్టం అధికారిగా (తహసీల్దార్), డివిజనల్ స్థాయిలో డివిజనల్ అధికారి (ఆర్డీవో)ఉంటారు. ఇంటి ఆవరణలో ఉన్న చెట్లను, పొలంలో ఉన్న చెట్లను కొట్టాలంటే అనుమతి తప్పనిసరిగా డీఎఫ్ఓ నుంచి తీసుకోవాలి.కానీ ఈ చట్టానికి అధికారులు తూట్లు పొడిచి, చేతివాటం పుచ్చుకొని విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చెట్ల నరికివేత నిలిపేసేలా, అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

- అనుమతి లేని వాటిపై చర్యలు తీసుకుంటాం : కష్ణమాచార్యులు (డీఎఫ్ఓ)

చెట్ల అక్రమ నరికివేత, కలప అక్రమ వ్యాపారం విషయం కిందిస్థాయి అధి.కారుల ద్వారా సమాచారం రాలేదు. అనుమతి తీసుకుండా చెట్లను నరికే యడం, అక్రమ కలప వ్యాపారం చేస్తే వారిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పర్మిషన్ తీసుకొని చలానా కట్టిన వాటికి మాత్రమే చెట్లను నరికే అనుమతి ఉంటుంది. అలా కాకుండా నిబంధనలు ఉల్లగించిన వారిపై చర్యలు తీసు కుంటాం. అక్రమ కలప వ్యాపారాన్ని ఏ శాఖ అధికారులు పట్టుకున్నా మాకు అప్పజెప్పాలి.

తాగునీటిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



వేసవికాలం దష్ట్యా ప్రజలకు తాగునీరు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పోలితో కలిసి జిల్లాలోని గ్రామపంచాయతీలు, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూర్, మున్సిపల్ ఏరియాలలో ప్రజలకు అందిస్తున్న తాగునీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా (461) గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో క్షేత్రస్థాయిలో ప్రజలకు తాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నీటి కొరత ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటి సరఫరా అందించాలన్నారు. సమ్మర్ యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా బోరు బావులు, హ్యాండ్ పంపులు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. నీటి వనలరులపై నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ట్రైబల్, వెనుకబడిన తరగతులు , తదితర వసతి గహాల్లో నిరంతరం త్రాగునీరు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ (గ్రిడ్) ఈఈ సురేందర్, డిపిఓ హరి ప్రసాద్, మిషన్ భగీరథ (ఇంట్రా) కష్టారెడ్డి, డోర్నకల్, తొర్రూర్, మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ కమిషనర్లు నరేష్‌రెడ్డి, శాంతకుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్, బీసీ, ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నరసింహస్వామి,బాలరాజు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో జరుగబోయే ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కోరారు. గురువారం మహబూబాబాద్ టౌన్ సెంటర్ నుండి అండర్ బ్రిడ్జి మీదుగా మదర్ తెరిసా ఇనిస్టిట్యూట్, బస్సు స్టేషన్, జింకల సెంటర్, అయ్యప్ప టెంపుల్, మీదిగా తిరిగి ఎమ్మార్వో సెంటర్ వరకు పోలీస్ కవాతు నిర్వహించారు. కేంద్ర బలగాల అధికారులతో జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ జోగుల చెన్నైయ్య, ట్రైనీ పండరి చేతన్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు,తో కలిసి కవాతు లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు కేంద్ర బలగాలు వచ్చాయని, త్వరలో మరిన్ని బలగాల వస్తాయని తెలిపారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దష్టి సారించినట్టు తెలిపారు. జిల్లాలో మొత్తం 1783పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో కొన్నింటిని సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్టు చెప్పారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కవాతు అనంతరం పారామిలిటరీ సిబ్బంది, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచనల ప్రకారం విధులు నిర్వహించాలని, పారామిలిటరి అధికారులకు ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు.

వ్యాధిగ్రస్తులను క్షుణ్ణంగా పరిశీలించి గుర్తించాలి

డీఎంహెచ్‌ఓ కళావతి బాయి

నవతెలంగాణ-మహబూబాబాద్



కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు సర్వేలో భాగంగా గురువారం మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని గుమ్మడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పరిధిలోని గిరిప్రసాద్‌నగర్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయ్ ఇంటింటి సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లా డుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం వల్ల అంగవైకల్యాన్ని నివారించవచ్చని అన్నారు. ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణం కలిగిన మచ్చలు గాని ఉంటే ఆ వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వద్దకు పంపించి నిర్ధారించాలని సూచించారు. గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం గుమ్మడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సెంటర్‌ను తనిఖీ చేసి పల్లె దవాఖాన వైద్యాధికారికి తగు సూచనలు చేశారు. సెంటర్ పరిధిలోని గర్భిణులను 12 వారాలలోపు నమోదు చేయాలని, ప్రసవానంతర ఆశా కార్యకర్తలతో పాటు గృహ సందర్శన చేసి ఫాలోఅప్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రవీందర్ రావు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, సిహెచ్ఓ కష్టార్జున రావు, ఇంచార్జ్ పిహెచ్ఎన్ మంగమ్మ, గుమ్మడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వైద్యాధికారిణి డాక్టర్ కిరణ్మయి, ఎన్సిడి కోఆర్డినేటర్ వెంకటేశ్వర రాజు, శ్రీనివాస్, పురుషోత్తం, పర్యవేక్షకు రాలు రత్నకుమారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిపెడ : కుష్టి వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మరిపెడ మండలంలోని ఆనేపురం గ్రామపంచాయతీ పరిధిలో జోగ్యాతండాలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వనకర్‌రెడ్డి మాట్లాడుతూ కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్, పిఎంఓ, క్రిష్ణ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్య పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంతో పాటు 18మండలాల్లో నెలకొన్న తాగునీటి సమస్యపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా కనీవిని ఎరుగని రీతిలో తాగునీటి సమస్య నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణాలు, మండలాల్లో, గ్రామాలు, తండాలు శివారు కాలనీల ప్రజలు తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వేసిన పంటలు ఎండిపోతున్నాయని, సాగునీరు అందక రైతులు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి ప్రారంభం కాకముందే తాగుంటి ఎద్దడి ప్రారంభమైందని, ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే ఎస్సారెస్పీ జలాలు, మున్నేరు నీటిని విడుదల చేయాలన్నారు. గ్రామాలలో బోరింగులకు మరమ్మతు చేయించాలని, ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీటి అసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, ఆకుల రాజు పాల్గొన్నారు.

బయ్యారం ఉక్కు తెలంగాణ ప్రజల హక్కు

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయినటువంటి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీనీ స్థాపించాలని దళిత సంఘం మండల నాయకుడు కందుకూరి ప్రదీప్ కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉక్కు బయ్యారం ప్రజల హక్కు అనే నినాదంతో ముందుకు వెళ్లామని ఆయన గుర్తు చేశారు. కానీ తెలంగాణ విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు కర్మాగారం స్థాపించడంలో పదేండ్లు కేంద్రంలో ఉన్న అధికార పార్టీ విఫలమైందని విమర్శించారు. బయ్యారం రిజర్వ్ ఫారెస్టలో 51హెక్టార్లలో ఇనుప ఖనిజం ఉన్నట్టుగా 2008 ఆగస్టులో జరిపిన నిపుణుల సర్వేలో తేలిందని, ఏడాదికి 4లక్షల టన్నుల చొప్పున 22 సంవత్సరాలు మైనింగ్ చేయవచ్చని నిపుణులు అంచనా వేశారని తెలిపారు. ఇనుప ఖనిజం నాణ్యత కూడా 60శాతంపైననే ఉందని నిపుణులు అంచనాకు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో ఉన్న మొత్తం వంద కోట్ల టన్నుల ఇనుప ఖనిజంలో బయ్యారం ఉక్కు 11శాతం ఉంటుందని తెలిపారు. బయ్యారంలో మైనింగ్ చేసేందుకు 200పైగా ప్రైవేట్ వ్యక్తులు కేంద్రానికి దరకాస్తు చేసుకున్నారని, 200ఎన్‌ఓసీలు కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పడం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 30వేల ఉద్యోగాలు స్థానిక నిరుద్యోగులకు లభిస్తాయన్నారు. ఉక్కు కర్మాగారం స్థాపించాలని, లేకపోతే తెలంగాణ ఉద్యమం తరహాలోనే బయ్యారం ఉక్కు కర్మాగారం కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.



సుధాకర్‌రావుకు మాజీ ఎమ్మెల్యే ఘన నివాళి

నవతెలంగాణ-పెద్దవంగర

వైద్యరంగంతో పాటు, రాజకీయాల్లో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు అందించిన సేవలు ఎనలేనివని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నల్లగొండ డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన సుధాకర్‌రావు కుటుంబ సభ్యులను గురువారం మండలంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. నిస్వార్థ రాజకీయాలకు చిరునామాగా సుధాకర్ రావు సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ప్రవీణ్ రావు, సురేందర్ రావు, ముత్తినేని శ్రీనివాస్, వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, మొర్రిగాడుదుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



నాటుసారా స్వాధీనం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌బీఐ బ్యాంకు వెనక గల్లీలో స్థానిక ఆబ్కారి సబ్ ఇన్స్పెక్టర్ రవళి తమ సిబ్బందితో గురువారం రైడింగ్ చేశారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు ఎనిమిది లీటర్ల నాటుసారాను రోడ్డుపై వదిలేసి పారిపోయినట్టు రవళి తెలిపారు. నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్టు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గార్ల : అక్రమంగా ఇంట్లో అమ్మకానికి ఉంచిన నాటుసారాను పట్టుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై జీనత్‌కుమార్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.మండల కేంద్రంలోని జీవంచిపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన డి.రాంబాబు అనే వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచిన 11లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com

కాళేశ్వరం అంతరాష్ట్ర బ్రిడ్జి వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర బ్రిడ్జి వద్ద ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్రలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎన్కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా వచ్చి పోయే వాహనాలను తనిఖీలు చేశారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ వాహన తనిఖీల్లో స్థానిక సివిల్ పోలీసులు, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

నవతెలంగాణ-వెంకటాపురం



పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఏజెన్సీలో సమస్యాత్మక ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో అప్రమత్తంగా ఉండాలని ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్ పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం మండల పరిధి లోని వెంకటాపురం, రాచపల్లి, మైదాపురం, కమ్మరిగూడెం, వాడ గూడెం పోలింగ్ స్టేషన్ల ను డీఎస్పీ రవీందర్‌తో కలిసి పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌లలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీఐ బండారి కుమార్, ఎస్సై ఆర్ అశోక్ ఉన్నారు.

'10'పరీక్ష కేంద్రాన్ని డీఈఓ తనిఖీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని డీఈఓ రామ్ కుమార్ పరిశీలించారు. గురువారం ఆంగ్లం పరీక్షలు విద్యార్థులు రాస్తుండగా తనిఖీ చేశారు. అన్ని పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించామన్నారు. వైద్యం, నిరంతర విద్యుత్, ప్రతి పరీక్షా కేంద్ర వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు, గ్రామపంచాయతీ సహకారంతో పారిశుధ్య పనులు చేయించినట్లు ఆయన తెలిపారు.

రిటైర్డ్ ఆల్ పెన్షనర్స్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ అల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా కృష్ణమూరి, ప్రధాన కార్యదర్శిగా మార్త రమణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి, ప్రధాన కార్యదర్శి జనగాం కర్ణాకర్ రావు, మహిళా కార్యదర్శి దాస్యం వరుణాకుమారి. ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఏనువంక నరసయ్య, ఉపాధ్యక్షులుగా ఇంకుపాప్ అలీ, బోనాల శంకర్, జంగిలి సుధాకర్, కోశాధికారిగా మామిళ్ల చంద్రమౌళి, ప్రచార కార్యదర్శిగా జూనూతుల రవీందర్ రెడ్డి, కార్యదర్శులుగా రేగురి లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి అంజయ్య. సిరంగి భద్రయ్యను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పెండ్యాల బ్రహ్మయ్య పరిశీలకులుగా లింగంపల్లి పాపారావు. పుప్పాల రామారావు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం విధితమే. గురువారం మహ దేవపూర్ మండలం సూరారం గ్రామంలో రెడ్డి కుల సంఘం, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ శ్రీను బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్ల రమేశ్ రెడ్డి, మడక ప్రతాప్‌రెడ్డి, ములకల్ల శ్రీనివాస్, తులసి మహేష్, సాంబశివారెడ్డి, ముక్తేశ్వర్, ఓడేటి లచ్చిరెడ్డి, చిన్నోల్ల రాంరెడ్డి, చిన్నొల్ల లచ్చిరెడ్డీ, చల్ల బాపు, నాగుల లక్ష్మారెడ్డి, చల్ల కష్టారెడ్డి, ఓడిటి రాజిరెడ్డి, ములుకల రవీందర్, ములకల్ల తిరుపతి రెడ్డి, ఎనగంటి తిరుపతి, ఎళ్ళంకి రవీందర్, నలుమాసుల నగేష్, సదాశివ్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లలో తెలంగాణ రీజినల్ కమాండెంట్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో గురువారం సాయంత్రం తెలంగాణ రీజినల్ కమాండెంట్ ఇసుకపల్లి రామశేషమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన అభిషేకం నిర్వహించిన అనంతరం శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

మొరం అక్రమ తరలింపు ?



నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ మైలారం గ్రామాలలో ఉన్న గుట్ట నుండి అక్రమంగా మొరంను తోడేస్తున్నారు. రాత్రి అయితే చాలు జేసీబీలు ట్రాక్టర్లతో నింపి మొరంను తరలిస్తున్న సంఘటన గాంధీనగర్ గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకెళ్తే... గాంధీనగర్ గ్రామంలోని కొందరు మొరం దందాకు పాల్పడుతన్నా రెవెన్యూ మైనింగ్, పోలీస్‌శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిం చడం గమనార్హం. గాంధీనగర్ మైలారం గ్రామంలో ఉన్న గుట్ట మొత్తం బావి మాదిరిగా గుంతలు చేసి మొరం తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.800 నుండి రూ.1000 వరకు తీసుకుంటూ చోద్యం చేస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. తెల్లవారుజామున 3 గంటల నుండి 8 గంటల వరకు రాత్రి ఆరు గంటల నుండి తెల్లారే వరకు మొరాన్ని సంబంధిత అధికారులు చూస్తుండగానే తరలిస్తున్నారని, పలువురు ఆరోపిస్తున్నారు. బుధవారం యథేచ్చగా మొరం తరలిస్తుండగా నవతెలంగాణ కెమెరాకు చిక్కింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొరం దందాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కొనసాగుతున్న 'పోషణ్ పక్వాడ'





నవతెలంగాణ-గణపురం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ పక్వాడ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. గురువారం మండలంలోని బుద్ధారం అంగన్‌వాడీ సెంటర్-3లో గర్భిణులు, బాలింతలకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అప్సర సుల్తాన మాట్లాడారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. పోషకాలతో కూడిన ఆహార నియమావళిని అలవర్చుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్‌లు ఆలూరి కోమల గంద్ర పద్మ, కళ్యాణి అనిత, ప్రమీల, సమ్మక్క, ఆశా వర్కర్లు జి లత, జి భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు ఆకుకూరలతో కూడిన ఆహారం తప్పనిసరి అని ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజన అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత హాజరై పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సరోజన మాట్లాడుతూ 3సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాలలో ఆట పాటలతో విద్యనందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి మాట్లాడుతూ బాలలకు ఎలాంటి ఇబ్బందులున్నా 1098కు సమాచారం ఇవ్వాలని అన్నారు. అనాథ పిల్లలకు మిషన్ వాత్సల్యం పథకం వర్తించే విధానాన్ని వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, డీసీపీయూ ఇన్‌చార్జి రాజ కొమురయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ ఐసీడీఎస్ పరిధి పలుగుల, బ్రాహ్మణపల్లి, ఎనకపల్లి గ్రామాల్లో గురువారం సీడీపీఓ రాధికరెడ్డి ఆదేశాల మేరకు అంగన్‌వాడీ సూపర్వైజర్లు నాగరాణి, బి రమాదేవి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించి మానసికంగా శారీరకంగా ఎదుగుదలతో పాటు స్కూల్ బుక్స్ అందిస్తారని అన్నారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టించాలన్నారు. 6నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు బుద్ధి మహేశ్వరి, మచ్చ శైలజ, తిరుపతమ్మ వెంకటలక్ష్మి, కవిత, రవళి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : చిరుధాన్యాలలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభిస్తాయని డాక్టర్ ఎం సునిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో పోషణ పక్షం కార్యక్రమాలను ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనంతలక్ష్మి కళావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ ఎం సునిత, తాహసీల్దార్ సజన్‌కుమార్, ఎంపీడీవో జవహర్ రెడ్డి హాజరై మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు చిరుధాన్యాలతో కూడిన పోషకాహారం తీసుకోవాలని అన్నారు. అనతరం సీమంతాలు, అన్నప్రాసన, ప్రతిజ్ఞ కార్యక్రమాలు పరిశీలించారు. పోషణ పక్షం





కోఆర్డినేటర్‌లు శ్రావణి, శిరీష అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మల్లూరులో గుప్త నిధుల కలకలం...

పోలీసుల అదుపులో తవ్వకాల ముఠా ?

ఫారెస్ట్ అధికారి సహకారం ?

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు గ్రామంలో గుప్త నిధుల తవ్వకాలు గుట్టుగా సాగుతున్నాయనే కలకలం చెలరేగుతోంది. ఈ వాదనలకు బలం చేకూరే విధంగా మల్లురులోని శ్రీలక్ష్మి నసింహస్వామి దేవాలయం సమీపంలోని అడవి ప్రాంతం పోడు భూమిలో గుప్త నిధుల తవ్వకాలు చేస్తున్న ముఠాను గురువారం స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు ప్రచారం జోరుగా సాగుతోంది. మల్లూరు గ్రామ సమీపంలో కొంత కాలంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు హేమాచల క్షేత్రం అడవి ప్రాంతంతో పాటు హేమాచల క్షేత్రం పై రాతికోటలో కూడ తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం. గుడి సమీపంలోని పోడు భూమి లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్టు ఆనవాళ్లు ఉన్నాయి. విషయం తెలుసుకున్న



పోలీసులు కొంత కాలంగా నిఘా పెట్టి 10మంది సభ్యులు ఉన్న ముఠాను గురువారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ ముఠాలో అటవిని ప్రభుత్వ సంపదలను కాపాడాల్సిన ఓ ఫారెస్ట్ అధికారి కూడా ఉన్నట్టు ప్రచారం జోరుగా సాగుతోంది.

విద్యార్థుల డిబార్‌కు కారణమైన ఏసీజీఈని సస్పెండ్ చేయాలి

అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరం రాజేందర్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో నలుగురు పదవ తరగతి విద్యార్థుల డిబార్‌కు కారణమైన ఏసిజిఈ శ్రీనివాస్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరం రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజేందర్ మాట్లాడారు. గత మంగళవారం హిందీ పరీక్ష సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందంలోని ఎంఈఓ దేవా, మలహర్ డిటి సుంకరి శ్రీనివాస్ లు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల పరీక్షా కేంద్రంలో తీష్ట వేసి రెండు గంటలపాటు విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ చిట్టీలు ఉన్నాయంటూ వికృతంగా తనిఖీలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీజీఈ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలోనే వీరు పరీక్ష కేంద్రంలో ఈ విధంగా ప్రవర్తించారని, వారి కక్షపూరిత ధోరణితో నలుగురి విద్యార్థుల జీవితాలు ఆగమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడల్ పాఠశాల పరీక్షా కేంద్రంలో



జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు ఉదయాకర్, తిక్క రాధాకష్ణ, భాస్కర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ పౌరులందరి బాధ్యత : ఎస్సై సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

శాంతియుత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి పౌరులు, రాజకీయ నాయకులు అందరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 4వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. అప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఎలాంటి ధర్నాలు, నిరసనలు తెలపొద్దని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి పొందాలన్నారు. రిటర్నింగ్ అధికారికి ముందు దరఖాస్తు చేసుకున్న రాజకీయ పార్టీకి సమావేశాలకు అనుమతి ఇస్తామన్నారు. సెంట్రల్ ఆర్మ్ ఫోర్స్‌తో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు ఎక్స్(ట్విట్టర్), వాట్సఅప్ తదితర సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులను పెట్టొద్దని సూచించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే పోస్టులను అనుమతించొద్దన్నారు. పెద్ద మొత్తంలో నగదు తరలిస్తూ పట్టుబడి నష్టాలపాలు కాకూడదని సాధారణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రూ. 50 వేలకు మించి తీసుకువెళ్తే విలువైన పత్రాలు ఎఫ్ఎస్‌సి,ఎస్ఎస్‌టి బృందాలకు చూపించాలన్నారు. ఆధారాలు లేని నగదును సీజ్ చేసి కలెక్టర్ ఆఫీసులో డిపాజిట్ చేస్తామన్నారు. 24 గంటల లోపు సంబంధిత విలువైన పత్రాలు చూపించి తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. పెళ్లిళ్ల, గృహ ప్రవేశాలు నిర్వహించుకునే సామాన్య ప్రజలు నగదు తరలింపులో జాగ్రత్తలు వహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు.

ఇండ్లకు తగిలేలా జెట్ విమానం చక్కర్లు !

నవతెలంగాణ-మల్హర్‌రావు

మూడు రోజులుగా ఇళ్లకు తగిలేలా జెట్ విమానం ఆకాశంలో చక్కర్లు కొడుతోంది. దీంతో మండల ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. అసలు విమానం ఇంత కింది నుంచి అది ఇళ్లకు తగిలేలా ఎందుకు చక్కర్లు కొడుతోందనే సందిగ్ధంలో ప్రజలు పడితే, పిల్లలు అచ్చర్యాని గురైతే, యువత మాత్రం జెట్ విమానాన్ని సరదాగా వీడియోలు ,ఫొటోలు తీసూ ఆహ్లాదం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మాత్రం సింగరేణి షాట్ లైట్ సర్వే అంటున్నారు. అసలు ఈ విమానం పై అధికారులకే పూర్తి సమాచారం లేనట్లుగా తెలుస్తోంది.

మడే పూర్ణిమ పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి భూపతిపూర్ తల్లడి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబీకులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మడె పూర్ణిమ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.



బాల్యవివాహాల నిర్మూలన పట్ల అవగాహన

ఐసీడీఎస్ సోషల్ వర్కర్ జ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని జలగలంచ గుత్తికోయ గ్రామంలో గురువారం ఐసిడిఎస్ సోషల్ వర్కర్ బి జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ మంజులతో కలిసి బాల్యవివాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహిం చినా చట్టరీత్యా నేరమని అన్నారు. అనంతరం బాల్య విహాల వల్ల జరిగే అనర్థాల పట్ల, బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ ఎం రజిని మాట్లాడుతూ జీరో నుండి 18 సంవత్సరాలలోపు పిల్లలకు రక్షణ, సంరక్షణ నిమిత్తం ఎలాంటి సమస్యలున్నా వెంటనే 1098 గాని, 112 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ మంజుల మాట్లాడుతూ పిల్లలకు చిరు ధాన్యాలు పప్పులు, పండ్లు, కొబ్బరి, బెల్లం, బాదం, కర్జూర, నువ్వులు, పాలు, బాలామృతం, గుడ్లు, తదితర వాటి ప్రాముఖ్యత గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎం టీచర్ వెల్ఫేర్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి రోజు పూలే-అంబేద్కర్ సేవా రత్న అవార్డులు

ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజు మహనీయుల ఆశయ సాధనలో కృషి చేస్తున్న వారిని గుర్తించి పూలే-అంబెద్కర్ సేవా రత్న అవార్డులు ఇస్తున్నామని ఆల్ ఎంపాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు. గురువారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో సంబంధిత ఆహ్వాన కరపత్రాలను సొసైటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు మెరుగైన సమాజ నిర్మాణం, మహనీయుల ఆశయ సాధన కోసం సొసైటీలో ఉన్న వనరుల



మేరకు మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. వారి జీవిత చరిత్ర గ్రంథాలు,పేద విద్యార్థులకు విద్య ఆర్థిక పరంగా ఆదుకోవడం, సామాజికంగా సేవలందించే వారిని సన్మానించి, అవార్డులు ఉచితంగా అందజేయడమే తమ సొసైటీ లక్ష్యమన్నారు. జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఏవైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఏడబ్ల్యుయు జిల్లా అధ్యక్షురాలు, ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్,ఏఏప్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య, ఏడబ్ల్యు కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, మండల ఉపాధ్యక్షురాలు ఎడ్ల పోసక్క, ఏవైయు జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్,కాటారం ఏవైయు కాటారం అధ్యక్షుడు వెల్పేల మహేందర్ పాల్గొన్నారు.